జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

బుధవారం | 9 | ఏప్రిల్, 2025 | పేజీలు 4

# చాతకొండ ఆరో బెటాలియన్‌కు రూ. 20 లక్షలు మంజూరు

## ఎంపీ వద్దిరాజు నిధుల నుంచి కేటాయింపు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చాతకొండలో గల 6వ బెటాలియన్ లో పలు అభివృద్ధి పనుల కోసం రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ. 20 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు నిధులు కేటాయింపు లేఖను సంబంధిత అధికారులకు అందజేశారు. బెటాలియన్ కమాండెంట్ డి. శివప్రసాద్ రెడ్డి, ఆర్.ఐ జీవి రామారావులు ఖమ్మంలో ఎంపీ రవిచంద్ర ను కలిసి బెటాలియన్ కు నిధులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కొత్తగా ఏర్పడిన తమ బెటాలియన్ కు ప్రత్యేక నిధులు లేకపోవడం చేత అభివృద్ధి పనులు చేయలేకపోతున్నామని చెప్పారు. ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరు చేస్తే బెటాలియన్ లో సెల్యూటింగ్ డయాస్ మరియు గ్యాలరీ నిర్మాణ పనులు చేపడతామని అన్నారు. బెటాలియన్ అధికారుల విజ్ఞప్తి మేరకు వద్దిరాజు తన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ. 20 లక్షలు మంజూరు చేస్తూ అందుకు సంబంధించిన లేఖను కూడా బెటాలియన్ కమాండెంట్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర కు బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాఘమయి



**కల్లూరు ఏప్రిల్ 08(ప్రజా జ్యోతి):** మండలంలోని 115 మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మట్టా రాగమయిదయానంద్ అందించారు. మంగళ వారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో కల్లూరు పట్టణం,మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 115 మంది లబ్ధిదారులకు రూ. 29,96,500 రూపాయలు విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించి, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి,రాష్ట్ర మంత్రులు బట్టి,తుమ్మల, పొంగు లేటి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మార్వో,ఎంపీడీఓ, కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, ఆళ్లకుంట నరసింహారావు, కె.వి.ఆర్ తోట సుబ్బారావు, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు,మహిళా,యూత్ నాయకులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి
- ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలి
- తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేయాలి
- కల్లూరు, తల్లాడ, వేంసూర్, పెనుబల్లి మండలాల్లో పర్యటించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్ తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, వేసవి కాలం నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు మౌళిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. చల్లని త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు, నీడ ఉండేలా చూసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని, నాణ్యతా ప్రమాణాలు తూచా - **మిగతా 2లో**

# రాజీవ్ యువవికాసం దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రతి దరఖాస్తుకు, దరఖాస్తుదారునికి రశీదు అందించాలి
- ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు గడువు
- ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో దరఖాస్తు స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** రాజీవ్ యువ వికాసం పథకం క్రింద వచ్చే దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు స్వీకరణ ప్రక్రియను మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అప్లికేషన్లు సమర్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లను పరిశీలించారు. పలువురు దరఖాస్తుదారులతో కలెక్టర్ ముచ్చటించారు. ఏ యూనిట్ లను ఎంచుకున్నారు అని అప్లికేషన్లు క్షుణంగా చదివి పెట్టుకున్న యూనిట్ సంబంధించిన పనిలోఎంత మేరకు అనుభవం ఉన్నది, ఎలాంటి కార్యచరణ చేసుకున్నారు, కుటుంబ సభ్యుల తోడ్పాటు ఉందా అని కలెక్టర్ వాకాబు చేశారు. ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉందని, ఆన్ లైన్ లో దరఖాస్తు సమర్పించేందుకు ఇబ్బందులు ఉన్న వారు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లేదా సంబంధిత మండల ఎంపిడిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ లలో ఆఫ్ లైన్ దరఖాస్తులు కూడా సమర్పించవచ్చని కలెక్టర్ వివరించారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ లేదా ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రంతో కలిపి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల స్వీకరణ కోసం 5 కౌంటర్లు ఏర్పాటు చేయడం



## వృత్తి శిక్షణా సంస్థల నుండి దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి పురంధర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి :** క్రిస్టియన్ మైనారిటీల కొరకు వివిధ రంగాలలో వృత్తి శిక్షణ ఇచ్చి ఉద్యోగ కల్పన కొరకు వృత్తి శిక్షణ సంస్థ(ట్రైనింగ్ పార్ట్ నర్)లుగా నియమించుటకు గాను వృత్తి శిక్షణ సంస్థల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వృత్తి శిక్షణ సంస్థలు జాతీయ నైపుణ్య అభివృద్ధి సంస్థ (NSDC) /టాస్క్(TASK)/ ఈ.జి.ఎం.ఎం. (EGMMS (MEPMA)/NI-MSME)తో గుర్తింపు, అనుసంధానం అయి ఉండాలని, లేదా డి.డి.యు.జి.కె.వై., పి.ఎం.కె.వై., పి.ఎం.కె.వి.వై., పి.ఎం.కె.కె. మినిస్ట్రీ ఆఫ్ మైనారిటీ అఫ్ఫైర్స్ కేంద్ర ప్రభుత్వ మొదలగు వారిచే ట్రైనింగ్ పార్టర్ గా ఉన్న వృత్తి శిక్షణ సంస్థలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన వృత్తి శిక్షణ సంస్థలు తమ దరఖాస్తులను తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, గృహ కల్ప రెండవ అంతస్తు, ఎం.జె.రోడ్, నాంపల్లి, హైదరాబాద్ లో తమ పూర్తి వివరాలతో (2) సెట్ దరఖాస్తులను ఏప్రిల్ 12 లోగా సమర్పించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గురుకుల కళాశాలలో మే 10న ప్రవేశ పరీక్ష నిర్వహణ

### గురుకుల విద్యాలయ ఖమ్మం జిల్లా సమన్వయ అధికారిణి రమ

**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి :** తెలంగాణ గురుకుల (రెసిడెన్షియల్) జూనియర్ కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (ఇంగ్లీష్ మీడియం) ఎంపీసీ, బైపిసి, ఎంఈసి గ్రూప్ లలో చేరుటకు మే 10న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12-30 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలంగాణ గురుకుల విద్యాలయ ఖమ్మం జిల్లా సమన్వయ అధికారిణి బి. రమ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలు, హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకొనుటకు www.tgrjdc.cgg.gov.in వెబ్ సైట్ చూడాలని, 040-24734899, 9490967222, 8008118813 నందు సంప్రదించాలని బి. రమ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సర్కార్ బియ్యంతో గిరిజన ఇంట్లో భోజనం చేసిన మట్టా.

**సత్తుపల్లి, ఏప్రియల్ 8 (ప్రజా జ్యోతి) :** వేంసూర్ మండల పరిధిలోని ఎర్రగుంటపాడు గ్రామంలో సర్కార్ సన్న బియ్యం లబ్ధిదారుని అయిన గిరిజన కుటుంబంము లను రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమాన్ని లబ్ధిదారులకు మంగళవారం పంపిణీ చేశారు. అదే లబ్ధిదారుని చిలకా రవి గిరిజన కుటుంబం ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో కూర్చుని సహపంక్తి భోజనాన్ని చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వము అని, ప్రతి నిరుపేద లబ్ది పొందేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని, సర్కారు సన్న బియ్యం ఇచ్చి దేశ చరిత్రను తిరగరాసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. ఈ విధంగా నిరుపేదలకు సన్న బియ్యం అందించడం పట్ల డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు గ్రామస్తులు నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు తాసిల్దార్, ఎంపీడీవో, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.




## ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫ్రీ హెల్త్ క్యాంప్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫ్రీ మెగా హెల్త్ క్యాంప్ - మన ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా ఏర్పరచుకొని - యశోద హాస్పిటల్ వారిచే ఖమ్మం పట్టణంలోని ఐఎంఏ హాల్ నందు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పూనకల్లు నీరజ, కార్పొరేటర్ కమ్మర్తకు మురళి, అన్నం సేవ పౌండేషన్ శ్రీనివాసరావు చే ప్రారంభించారు... ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మేయర్ నీరజా, మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల సేవాగుణం మరువలేనిది అసోసియేషన్ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్లు కుటుంబ సభ్యులను కూడా ఈ అవకాశం ఉన్నందువలన ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేయర్ సూచించారు. తధానంతరం 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి, మాట్లాడుతూ. రాష్ట్రంలోని 17,000 సభ్యులు ఉన్న సంఘం ఫోటోగ్రాఫర్లు పది రూపాయల సహాయంతో మరణించిన ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు 1,70, 000 రూపాయలు నుండి 2, లక్షల వరకు అంతేకాక వారి పిల్లల చదువులకు ఆర్థిక సాయం చేయడంలో రాష్ట్రంలోని నెంబర్ వన్ సంఘంగా ఉన్నదని అన్నారు... ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎల్ఈడి అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ , రాష్ట్ర



నాయకులు సంపత్,ఖమ్మం జిల్లా ఫోటో & వీడియో గ్రాఫర్ల అధ్యక్షులు మారగాని వెంకట్, జిల్లా కోశాధికారి నీరుడు తిరుపతిరావు ఖమ్మం పట్టణ అధ్యక్షులు కమటం రఘు ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు మల్లెల వీరన్న చింతకాని మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు ముదిగొండ అధ్యక్షులు వీరబాబు మధిర మండల అధ్యక్షులు పార్వతి బోనకల్ మండల అధ్యక్షులు నరసింహా రావు ఖమ్మం పట్టణ ప్రధాన కార్యదర్శి రంజిత్ కోశాధికారి కేఎస్ బాబా జిల్లా నాయకులు, బాబాయ్ ఆకుల రాంబాబు, సంగయ్య జంగం దామోదర్ శ్రీను,సాయి, తిరుపతిరావు, శ్యామ్, రవి నరేష్, శంకర్, అనిల్, ఓమేగా శ్రీకాంత్, కిశోర్, శివ, సాయి డిజి ప్రెస్ నరసింహారావు, చావా సంపత్ కుమార్,మరియు దాదాపుగా 300 మంది ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ సభ్యు లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భోజనాలు ఏర్పాటు చేసిన సాయి ల్యాబ్ నరసరావు కి, ఆర్థిక సహాయం చేసిన అరుణ్ స్టూడియో అరుణ్, ఐ మార్క్ జగన్ మరియు సహాయ సహకారాలు అందించిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.

## రైతులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం : మట్టా, ఏఎంసి

### పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం

**సత్తుపల్లి, ఏప్రియల్ 8 (ప్రజా జ్యోతి):** ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన పంటకు,మద్దతు ధర లేకపోతే రైతు బాధలు ఎలా ఉంటాయో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలుసు అని,వారి శ్రేయస్సు కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు సేర్ఫ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. రామన్నపాలెం, చిన్న మల్లెల, కుంచుపర్తి, అమ్మపాలెం,ఎర్రగుంటపాడు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం మద్దతు ధర 2,320 రూపాయలుగా ప్రకటించారని, అంతేకాకుండా రైతుకు మద్దతు ధర బోనస్ సన్నధాన్యానికి 500 రూపాయలు ఎడిషనల్ గా ఇచ్చే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ధాన్యం అమ్మిన వారం రోజుల్లోపుగా నేరుగా రైతు అకౌంట్లోకి డబ్బులు జమవుతాయని అన్నారు. రైతులు దళారుల నమ్మి




మోసపోవద్దని ప్రభుత్వమే చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతును ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, ఎంపీడీవో, ఏపీఎం, ఏవో, ఏఈఓ రైతులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

(మొదటి పేజీ తరువాయి..)

తప్పకుండా పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్ సంచులు, ప్యాడీ క్లీనర్, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలని, అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని అన్నారు. తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో నూతన రేషన్ కార్డు దరఖాస్తుదారుల విచారణ ప్రక్రియను ఆదనపు కలెక్టర్ పరిశీలించారు. పెనుబల్లి మండలం మండలపాడు గ్రామంలో సూర్య తేజ రైస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం దిగుబడి సకాలంలో పూర్తి చేయాలని, హమాలీల కొరత రాకుండా చూసుకోవాలని అన్నారు. అనంతరం వేంసూరు, పెనుబల్లి మండల తహసిల్దార్ కార్యాలయాలు సందర్శించిన అదనపు కలెక్టర్




ప్రభుత్వ భూమి రికార్డులను తనిఖీ చేశారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్‌హెచ్‌పిలకు విధి నిర్వహణపై శిక్షణ

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** మంగళవారం జిల్లా లో పని చేస్తున్న ఎం.ఎల్.ఎచ్.పి. (మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ల ) లకు విధి నిర్వహణ పై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా వచ్చిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.కళావతి బాయి మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు మాతా శిశు సంక్షేమం, వ్యాధి నిరోధక టీకాలు, ఎయిడ్స్ %ం% లెప్రసీ, సంక్రమణ మరియు అసంక్రమణ వ్యాధుల నిర్వహణ, క్షయ వ్యాధి నివారణ కార్యక్రమాలు చేపట్టి ప్రజల కు నివారణ కార్యక్రమాలు గురించి అవగాహన కల్పించాలని కోరారు. అలాగే వడదెబ్బ తగలకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు పై ప్రజలలో అవగాహన పెంచి జాగ్రత్తలు తీసుకొనే విదంగా చూడాలని తెలిపారు.ఓ పి తప్పని సరిగా చూడాలని, విధి నిర్వహణ లో అలసత్వం వీడి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని కోరారు. డాక్టర్ రామారావు PO (NCD) మాట్లాడుతూ ఆమ్ (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ) లందు అందుబాటులో యున్న (12) ఆరోగ్య సేవలు గురించి వివరించటం జరిగింది. PO (CHI) డాక్టర్ చందునాయక్ మాట్లాడుతూ రొటీన్ ఇమ్యూనైజేషన్ సెషన్ లు



నిర్వహించడం, వాటిని ఈ విన్, యూ విన్ యాప్ నందు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సైదులు డిప్యూటీ డిఎంఎచ్ఓ, డాక్టర్ వెంకటరమణ పిఓ (NVBDCP&Aids &leprasy), Demo వి సుబ్రహ్మణ్యం మరియు డి పి ఓ దుర్గ పాల్గొన్నారు.

# అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా

### విద్యుత్ అధికారి ఇనుగుర్తి శ్రీనివాసా చారి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** మంగళవారం ఖమ్మం జిల్లా విద్యుత్ అధికారి ఇనుగుర్తి శ్రీనివాసాచారి ఖమ్మం రూరల్ మండలం రూరల్ మండలంలో పర్యటించి వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు,ఎం వెంకటాయపాలెం సబ్‌స్టేషన్ లో సుమారు 5 లక్షల విలువైన బ్రేకర్ ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ ఏర్పాటు వల్ల పరిధిలోని పరిశ్రమలకు, గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరా లో అంతరాయాలు తొలగిపోతాయి. అదేవిధంగా వరంగల్ క్రాస్ రోడ్డు పరిధిలో ఏదులాపురం పంచాయితీలో సుమారు 5 లక్షల వ్యయంతో 160 కెవిఏ ట్రాన్స్ఫార్మర్ సత్యనారాయణపురంలో 100 కేవీఏ ట్రాన్స్ఫార్మర్ 3 లక్షల వ్యయం జి స్కా నగర్ కాలనీలో 100 కె వి ఏ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించడం జరిగింది.( 3 లక్షల వ్యయం) అందువల్ల ఆయా గ్రామాలలోని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు అంతరాయాలు లేకుండా అందించడానికి అవకాశం కలుగుతుంది. ఈ కార్యక్రమంలో ఖమ్మం



రూరల్ డి ఇ, సిహెచ్ .నాగేశ్వరావు ఏడిఈ రామకృష్ణ ఏ ఈ లు ప్రభాకర్ రావు మరియు రామారావు సంబంధిత సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి క్యాంటిన్లో నాణ్యమైన ఆహారం అందించాలి

**సత్తుపల్లి, ఏప్రియల్ 8 (ప్రజా జ్యోతి) :** కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు ఉద్యోగులకు సింగరేణి ప్రైవేట్ క్యాంటీన్ నుండి నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని, సంక్షేమ అధికారి దేవదాస్ తో మాట్లాడిన బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ మరియు ఐఎన్టీయూసీ నాయకులు,సత్తుపల్లి జే.వి.ఆర్ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ ,సి.హెచ్.పి లో విధులు నిర్వహిస్తున్న సుమారు 2500 మంది ఉద్యోగుల కోసం సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమం మరియు పౌష్టిక ఆహారం అందించాలని, రెండు సంవత్సరాల కాలపరమతితో సుమారు ఒక కోటి 60 లక్షల న్యాయంతో క్యాంటీన్ కాంట్రాక్ట్ అందించడం జరిగిందని,ఉద్యోగులకు ప్రైవేట్ కాంట్రాక్ట్ క్యాంటీన్ నుండి మొదట్లో నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు అందించినప్పటికీ,గత కొద్ది రోజులుగా ఉద్యోగులకు అందించే ఆహార పదార్థాలు నాణ్యతగా తగ్గించారని ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. సంబంధిత యాజమాన్యం క్యాంటీన్ పై చొరువ తీసుకొని ఉద్యోగులకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని



కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కోటి , క్యాంటీన్ కమిటీ మెంబర్ రామచందర్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేంద్రరావు , నాయకులు దావూద్ , సందీప్ , రషీద్ , మోసిన్ , సుదర్శన్ ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువవికాసం దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి..)



జరిగిందని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తు వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేస్తూ దరఖాస్తుదారులకు రశీదు అందించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్క సామాజిక వర్గానికి విడివిడిగా ఒక రిజిస్టర్ లో వివరాలు నమోదు చేసి దరఖాస్తుదారులకు అప్లికేషన్ స్వీకరణ రశీద్ అందించాలని కలెక్టర్ సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకంలో 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు సబ్సిడీ యూనిట్లు లభిస్తాయని, అభ్యర్థులకు వ్యవసాయేతర యూనిట్లకు 21 నుంచి 55 ఏళ్ళ వయస్సు ఉండాలని, వ్యవసాయ యూనిట్లకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఉందని అన్నారు. కలెక్టర్ పరిశీలన సందర్భంగా, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ షఫీ ఉల్లా, సుజాత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఒలంపియాడ్ ఐఐటిలో గెలుపొందిన విద్యార్థులకు సీల్డ్ మెమొంట్ లను అందించిన కార్పొరేటర్ తోట రామారావు గోవిందమ్మ



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం గాంధీచౌక్ భక్త పోతన వీధి లో ఉన్న వండర్ కిడ్స్ హై స్కూల్ నందు ఇటీవలే జరిగిన సైన్స్ ఎక్స్పో ఒలంపియాడ్ ఐఐటి లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు సీల్డ్ మెమొంట్ లను కరస్పాండెంట్ కె శ్రీధర్ రెడ్డితో కలిసి కార్పొరేటర్ తోట రామారావు గోవిందమ్మ అందజేశారు. ఈ సంధ్భంగా వారు మాట్లాడుతు విద్యార్థులు చదువులో బాగా రాణించాలని, పేద బడుగు వర్గాల విద్యార్థులకు చక్కటి బోధన అభ్యాసని అందిస్తున్న పాఠశాల యజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. వచ్చిన అతిథులను పాఠశాల ఉపాధ్యాయుని బృందం శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే వచ్చిన అతిధి గణిత ఉపాధ్యాయుడు ఎస్.కె జానిమియా ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నరసింహ రెడ్డి, పూర్ణబిందు , చామకూరి రమేష్, ఝాన్సీ రెడ్డి, జానిమియా, తదితరులు పాల్గొన్నారు.

# ట్రేడ్ యూనియన్ మహాసభల ప్రచారం

**పెనుబల్లి, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):** వైరా పట్టణంలో ఈ నెల 13 వ తేదీన జరగనున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టీ.యూ.సీ.ఐ. ) మొదటి మహాసభల సందర్భంగా పెనుబల్లి మండల పరిధిలోని మండాలపాడు రైస్ మిల్లుల వద్ద మంగళవారం జిల్లా హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కె. పుల్లారావు గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హమాలీలనుదేశించి పుల్లారావు మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల మేలుకోసం సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ , స్కీమ్ వర్కర్ల సమస్యలపై చర్చించే ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘ నాయకులు రామినేని సీతయ్య, పుచ్చ జోగారావు, రేగుముడి శ్రీను, పురం వెంకటేశ్వరరావు, పుచ్చ అశోక్ , కత్తి రాజు తదితరులు పాల్గొన్నారు.



